డువునవచ్చునదీ యింతియెవ్వరో యెఱుగంగ రాదు- బోయినీవచటికిపొలతినిదో
డు-కొనిరమ్మటన్నానొకదాసి పోయి-మనుజేశుసతిజూచిమాయమ్మనిన్ను- యి
తివేగదోడితెమ్మనిపంపెనుబంచె- నతివనావెంటరమ్మనిదోడకొనుచు-చనుదేర
నమ్మహీశ్వరుదేవిజూచి- కోమలమారనారాజమాతకిట్లనియె- నిందీవరాక్షి
నీవిటువంటివగల◆ నెందుజూడ మెయ్యదవునీవెవ్వరిదాన-విలలోననీకంబ్రా కేమిదె
చ్చావు◆ కలకంఠినీమేనగలలక్షణమ్ము◆ లరసిచూచినచోద్యమగుచున్నదిప్పు◆
డెరిగింపునీవిధంబెల్లరాకనిన◆ జలజాక్షి సైరంధ్రిజాతికోమలిని◆ సతిమాసొ
రగంధర్వులనుమంత్రప్రభమునచరియించుచునున్న నేమరియు◆ ప్రధురాణియను పేర
బరగిత్రిభాత◆కలిగినసైరంధ్రికాంతలలోన◆కలపంబుగడు లెస్సగ గూర్చగల
ను◆ కోకలుగట్టనుకుంకుమబెట్ట◆ పోకలువణించపువ్వులుగట్ట◆కాటుకబెట్ట
నుగంధంబుబూయ-పాటింపసూటిగా బాహటుదీయకురు లెల్లసవరించికొప్పు
నిలింప◆ తెరగొప్పకస్తూరితిలకంబుదీర్ప◆ నవరత్నములు దెచ్చినవ్యసూత్రము
లదవిలించికళ్ళముపనగిళింపనేర్తు◆ పనిబూనియటువంటిపనులొనరింపనను
పుగాయచేతనౌనుకాదనక◆ మరువకనెన్నొరమాట పెద్దైదను◆ పొంగించ్లప
నులకుపోవనెన్నడును◆ చెలరేగిమగవారిచెంతకుంబోవ ◆ పలువిచ్చివగనోప
భబుమాటలాడ◆ కొరతనేగట్టినకోక యేగాని◆ మరియేవియొల్లసమ్మదము
దైవారం◆ తలపువనన్నుపివాసినిగానేలి◆ నిలువుమనిలిచెదనీదరిని◆ నారాజ
మాతయయ్యావనీశుడతిని◆ కారుణ్యరసమొప్పగాజూచి మెచ్చి◆ యదిలక్ష్మి
దేవియమరినయట్లు ప్రోదిగామాకెల్లబుద్ధిచెప్పచును◆నొనరంగనావద్దనుం

డవేయుమ్మ యసుర క్తినీకిష్టమైనచందమున, ననుచుగూతసుగంధయనుకన్య బిలిచి-యనిశంబుసతిబోవుమనియొప్పగించె।దమయంతియచ్చోటదానేర్చు పనుల- క్రమమొప్పజేయుచుకలగుచునుండె.

నలచరిత్రము - ద్విపదకావ్యము - చతుర్థభాగము.

సంపూర్ణము.

శ్రీరస్తు.

నలచరిత్రము - ద్విపదకావ్యము.

పంచమభాగము.

నక్కడనలుడయోధ్యాపురంబునను।మక్కువమీరనమ్మను జేపగొల్చి।పలికినమ్మదమైనపనులు జేయుచును- మెలగుచునానల మేదినీనాథు- డొకనాడువెన్నెలనోగిగాయుచుండ।నకలంకమత్తితోడనటవర్ణించి।తనప్రాణనాయకిదలచిచిత్తమున।తనలోనతానిట్లుతలపోయదొడగె- నక్కటానిన్ను ఘోరాటవిడించి, పోకుచువచ్చి ఈపురిజేరినాథ, నను నీవు వెదకికానలలో నదిరిగి-కనలేక నెట్టిదుఃఖముబొందినావొ- గిరిగృహంబులనిన్ను కేసలు [illegible] కి-గురుమృగంబులచేతకూలితివేమొ। పన్నుగాపొదలలోపలనున్న వె [illegible] న్నగంబులకగపడితివియేమొ- యీయెడననుగానకడలుచునుండ- బో [illegible] మాయలబోయితో భామ- వెలవెలబాటునవెదకుచునున్న - పలు [illegible] వెంతబడలితో చెలియ-విడువకననునీవు వెదుకంగవచ్చి- యుడుకుల [illegible] నెట్టిగితో తరుణి-కలనైనను బాయగాజాలననుచు-పలికితినీవు డెట్లు [illegible] లలన- నిదుర మేల్కొనినన్ను నెమ్మితో గాన- కదరిమోటిగమూర్ఛ [illegible] త్తో తరుణి- ఏదేశముల కేగియెందున్నగాని- నీదెసపాటిల్లెసిద్ధరక [illegible] గొల్చురాజులతాను సేవింప- పనిచినతనవాతిఫలమునెన్నచు [illegible] నీరీతితలపోయుచుండ- వినిబుఋతుపర్ణుడందునిస్మయంబంది- [illegible]

హుకమెన్నడునీవు- మదిరాక్షికలదని మదిలోసదలప- విప్పుడుదలచినీవేల శోకించె- నప్పుడాయింతిని నడవిలోవిడిచి- నప్పతి వెంతలావణ్యంబుగలదో- యచ్చపలాక్షినికన్ననుమరియు- నెట్టిరూపముగలయింతియోదాని- నెట్టనన డవిలోనిల్పిరానగునె- కంతుడునీమీదగదిసెకాబోలు- నింతినిదలచినీవిట్లే డ్చుచున్న- నదినిన్నుదలచిపుష్పాస్త్రునిబాధ- మదిలోననేమనమరుగుచున్న దియొ- హరిహరబ్రహ్మాదులంతటివారు- మరునికివెరచిభామలనురంబునను శిరముననొక్కన జేర్చుకున్నారు. సరసతనీయంతచక్కనివాడు- పుక్కిటని ల్లాలిబూనంగలేక- నొక్కడవిట్లుండనుచితమేయనిన- విని వెలవెలబారి వెర చినలుండు-జననాథనాకేలసతినిన్నుజూచి-రోయకసతులుగోరుదురెపొందు కాయజుడిపుడు నాకడకేలవచ్చు- నావగజూచిననగుదురుజనులు- భూవరనే ప్రొద్దుబుచ్చెడికొరకు- సొలవకనొకరాజసుద్దులుమదిని- తలపింపునుడివితిద ప్పిదినాకు-నను గేలిసేయకునరనాథయనిన- దనలోననవ్వుచుధరణీశుడరుగ చచ్చినచావుగాజనలోకనాథు-డచ్చోటనాత్మలోనడలుచునుండె - నక్కడ నంతభీమావనీనాథు-డెక్కడబోయిరోయింతియునలుడు- పొక్కుచునేదేశ మునసున్నవారో- యక్కటాయనియాత్మనందందబొగిలి- తనమంత్రివరుల బాంధవులభూసురుల, యనుమతివసుదేవుడనుపురోహితుని- పిలిపించియత నికిప్రియమునందిల్ల- బలిశహేమపటాదిబహుమానమిచ్చి- యనఘాత్మనా కూతురల్లుడేదేశ- మునసున్నవారకో భూదేవనీవు- వేవేగజనివారివిధమెల్ల దెలిసి-రావలెననితన్నుప్రార్థించుకతన.పనిబూనియప్పుడాబ్రాహ్మణోత్త ముడు- తనవారితోగూడతడయకనరిగె-గౌళదేశంబుబంగాళదేశంబు మా ళవదేశంబు మత్స్యదేశంబు-సౌరాష్ట్రమగధఘూర్జరమహారాష్ట్ర శూ రసేనపుళిందచోళలాటాది- దేశంబులందెల్లద్రిమ్మరికాశి-కాంచీప్రయాగాది ఘనపట్టణముల- పుణ్యాశ్రమంబుల పుణ్యఘట్టముల- పుణ్యతీర్థంబులపు ణ్యభూములను- క్రమమొప్పవెదకి నెక్కడగానలేక- తమలోనతాము సం తాపంబునొంది- యురువడినాసుబాహునిపట్టణమున- నరయుదమనియప్పు డాపురిజేరి- యరయుచు నుండిరి యిటకొన్నినాళ్లు - గురుభక్తి నాసుబా హుండొక్కనాడు- దానముల్సేయంగ దలచిసద్విజుల - భూనాథుగను గొని బోవంగజూచి - వసుదేవ ముఖ్యులు వారితోగూడ - పోసగదాన మబట్ట బోవుచందమున - జనిరాజు నిలయంబు చయ్యన జొచ్చి - యొ

నరచింతలఁజూచుచుండఁగా నచట- నెరయుచిక్కొదవిన నెరివేణితోడ- వరికించి నరిచెడిపదములతోడ- నునుగళ వెడలునిట్టూర్పులతోడ- గుడుగుడుక్కున మ్రింగుగుగ్గిళ్ళతోడ- వన్నెజారినయట్టివాతెరతోడ, చెన్నుదొలంగిడస్సిన మోముతోడ, లలిదప్పి మొలకుచాలనిచీరెతోడ- సులుకుచు నొకచోటనుండఁగాఁజూచి- యువనీశుసతియైనయాదమయంతి- యనవునశోకాదకోయనిసంశయమున- వసుదేవుడప్పుడావనితదగ్గరకి- వెస జేరరాఁజూచి శెలవెలబోయి- తినతండ్రిసన్నిధిదగువిప్రుఁడనుచు- తనలోన దెలిసియుత్తరిజూడవెరసి- మొనసిన వగలతోనిలజూచుచుండ- కనుగొనిదమయంతిగామనంబునను- దలచియావిప్రుండుతరలాక్షిగదిసి- కలిగిననీళ్ళలోకమలినిబోలి- జలధరంబులలోనిశతరేఖబోలి- మలినాంబరములోనిమణియునుబోలి- చలితధూమావృతజ్వాలినిబోలి- యోచంద్రవదనయిందున్నావెనీవు- రాజపుట్టుకబుట్టిరాయిడిబడితె

దమయంతి తనతండ్రిపురంబు జేరుట.

దమయంతి వినుమునీధవుడెందుబోయె- మనుబాఁపుమీతండ్రిమహినెల్లవెదుక- నినుడుబేరెబుగత్తియాదమయంతి- తన మొగంబునచీరతగజేర్చియేడ్వ- విని కలఁగిసునంద వేవేగకదలి- జననిదగ్గరకేగిచయ్యనబలికె- మనప్రభురాణియేమకోకాని తెలియ- దెసలేనిదీనత నేడ్చుచున్న- దొరకభూసురునిజూచి యుడుగకననిన- నకలంకమతితోడ నారాజమాత- గ్రక్కునవచ్చియాకాంతాలలామ- నక్కునజేర్చియారార్చవాకుఁడిచ్చియచ్చటనున్న బ్రాహ్మణునిలోకించి యిచ్చపలాక్షియిట్టెలశోకిప- నిటకుబంచినవారలెవ్వరుమిమ్ము- దటుకున నిప్పుడంతయుజెప్పుమనిన- వినివసుదేవుడావెలదినీక్షించి- మనసుననలరియామగువకిట్లనియె- వినుమువిదర్భభూవిభుపురోహితుడ- ననురక్తివసుదేవుడనుపేరివాడ- నీరేజవదనయానృపశేఖరునకు, కూరిమిఃపుత్రిమక్కువదమయంతియనిపేరుకలిగినయలినీలవేణి- కనకశోభనగాత్రికంజాతనేత్రి- నలునిపట్టపురాణినయకీరవాణి- విలసితకల్యాణివిమలాబ్జపాణి- పూర్వకర్మంబునవృషశేంద్రునకు- సర్వమహీరాజ్య సంపదలెల్ల- జూదంబులోనోడి సుదతితో నలుడు- మోదంబుదప్పియిమ్ములకానకరిగె, ననువార్తవినిమమ్మునరసిరమ్మనుచు, ననిచెభీముడు మేమునందంద వెదకి యెచ్చటగానక నేనుచింతించి యిచ్చటగనుగొంటిమీదమయంతి- నని చెప్పవినివారినగ్గించికరుణ- గనుగొనిదమయంతి కౌగిటజేర్చి- యారాజమాతయిట్లని యేడ్వదొడగె- ధారుణీశుని

తళ్ళడింపుచును- పడతినివెట్టిబాధలబొందినావా- పుడమిరేడెక్కడబోయె
నాడమ్మ-యెలనాగయొంటిగానెట్లువచ్చితివి, యిలయేడుదీవులనేలుభూపతికి
తరుణివయ్యునంటికగని వేషంబు, ధరియింపవలసె నాతల్లి రోసీకు-నవనిలో
పాపాత్మురాలనుగాన-కోవబాసినట్టిదుఃఖముచూడవలసె-నాతల్లి నాయమ్మ
నాముద్దుబిడ్డకే-ఈతెరంగెల్ల నాకెరుగింపకప్పు-డేలదాచితివి నన్నెరుగవేత
ల్లపోషింపనీపు నాపుత్రివనీదు-తల్లియునేనొక్క-తల్లిబిడ్డలము- తల్లి నీకేబినత
ల్లి నీసుమ్ము-చెప్పలేయిటకువచ్చిన తెరంగనిన- యప్పుడు దమయంతియతివకి
ట్లనిదా-ధరయెల్లనేలెడి నాథపుడుచు నేను, యురుతరాటవులకునాగిపోవుచుం
డ-పతికట్టుపుట్టంబు పత్తులే తెంచి- యతివేగగయికొనియరిగెనంతటను-నా
కోకకొంగుభూనాథుండుగట్టి- శోకంబులోనొక్క-శూన్యగేహంబు-జేరితిమ
టనిద్రచెందితినిన్ను-తెరిపారగాజూచి ధృతిదిగవాడి- నాపతిభూపతి నాపాటు
చూచి-నోపక నాచీరజోకకొంతచించి-తానదిగట్టుక తలగి లేచినను, నానాథు
డెచటగానకరణ్యముల-నడరాని బాధలబడిసిగ్గుకొంత - విడువక సైరంధ్రివే
షంబుదాల్చి-నీతోడ జెప్పక నేగొల్చియుంటి- భూతలాధిపుడెందుపోయెనో
యెరుగ-కనకాంగి మమ్మిట్లు కలిచేచదొడగె-నగవుకువగచిమున్నక్కటా ఏ
వహ-బొందని బాధలబొందితేయనుచు మందయానకు వేగ మణిభూషణములు
కనకవస్త్రములొసంగదలంచినీవు। పెనిమిటినేనింక వెదకబంపెదను। చేకొని
యిప్పుడీచీరధరింపు। శోకంబువలదన్న సుందరిజూచి। చిరునవ్వునవ్వియాచిగు
రాకుబోడి। యతుదారతనలోకమడచియిట్లనియె। నాసరివారిలో నగుబాటు
గాగ-నీసొమ్ముధరియింప నెట్లొప్పుదాన, పతినరణ్యంబున బాసినే తెంచి। యు
తివేడ్క-సౌఖ్యంబులందెనటంచు। నవనిజనావలి నన్నాడుకొనరె। యిదియేల
నాజీవితేశుండు లేని। వెనుక సౌఖ్యము లేల వేడుక లేల। యినవంశతిలకుండు వ్రా
దయోశ్వారుండు। నాపాలిదయివంబు నాప్రాణపదము। నాపెంపు నాసొంపు నావ
ట్టుగొమ్ము। నామేలుచెలికాడు నానోముఫలము। నామెచ్చునలరాజు నన్నేలు
రాజు। ననుగూడియుండిననాటికి సౌఖ్య। మనుభవించెదగాక నమ్మ నేడేల। నవ
పుడు దమయంతిసత్యూరడించి। తనయునకెరుగించితద్దయుభక్తి। వనుదేవము
ఖ్యులవనుసపూజించి। పసగలబంగారుపల్లకినుంచి। తామరసాక్షినితగువారి
గూర్చి। భీమునిపురికినంపినపోయిచేరి। నలినాక్షియిప్పుడానగిరిలోపలను। పల
వ ంపుచు వేగపల్లకిడగ్గి- తనతండ్రిపదములతప్పక వ్రాలి। ఘనమైనశోకాగ్ని

క్రాఁగుచునుండ, తల్లి వేగమె వచ్చి దనయతోఁ బగఱు, వెల్లువమునిగియా వెలదియిట్లనియె, పట్టభద్రుని చెట్టబట్టియీరీతి. కట్టుబట్టయు లేక కట్టితే తల్లి, నీతోఁటివారెల్ల నెమ్మది బ్రతుక. నాతికినిటువ్రాసెనా పద్మభవుఁడు, యొద్ద బిడ్డలు లేకనుండెడునీకు, తద్దయు కష్టంబు దార్కొనఁ జేసె. తల్లి నేఁడిటువంటి తగని వేషంబు, లెల్ల ధరించితి వెట్లోర్చితమ్మ, సరసిజాననభద్రశాలలడించి, యురళయిలముల నెట్టులుంటివో యమ్మ, చపలాక్షి సౌధసంచారంబు విడిచి, విపినభూములనెట్టు విహరించితమ్మ, నెలతని బంగారునిలయముల్ డించి, యిలపర్ణశాలల నెట్లుంటివమ్మ, చెలియ నీమృదువైన శయ్యలడించి, శిలలపై నెట్టువసించితివమ్మ నలినాక్షి నీప్రాణనాథుని బాసి. యెలనాగ నడవుల నెట్లుంటివమ్మ, మగువ నీ కెనయైన మగువలడించి, మృగసంఘముల నెట్లు మెలఁగితివమ్మ, నీరూపు నీచూపు నీసొంపు పెంపు, నీరాజ్యవిభవంబు నేఁడెందుఁ బోయె, నెలఁతి నీబిడ్డల నిద్దఱిఁ జూచి విలపించుచుండుమో వెలఁది యేవేళ, నలమహీశుఁడు తననగరంబు బాసి పొలతితోఁ గాననభూమికిఁ బోయె, నను వార్త దెలిసి మీయయ్యయింతింత, యనరాని ఘోరశోకాబ్ధిలో మునిఁగి, యున్నాఁడు కాలువునమెక్కనాడరుగ, డన్నము దినఁడు మిమ్ముందరఁ దలఁచి. తనలోన తానుసంతాపంబునొందు, ననియేడ్చి బిడ్డలనప్పుడురప్పించి, తేనయకొప్పించి దమయంతిచనులు, పాలు పొంద జేసియు బిడ్డలమీఁద, గరిగెలలోఁ బాలకయి వడిగురిసె, ధరణీశుసతియంత తనలోన తాను, బిడ్డలనుజూచి తనయున్న జూచి, పెనుకొన్న వగలతో విలపింపఁదొడఁగె, భూకాంతుఁ డప్పుడు పుత్రుఁడు నంను, శోకంబువారించి సుతనాదరించి, యేలయేడ్చెదవంమయు నకులాధిపుని, యేలీలనయినను నిటకురప్పింతు, ననిపుత్రివృత్తాంతమంతయు నడిగి, వినియిట్టివగలచే వేగితే తల్లి, యని చాల విలపించియా రాజమాత, పనిచిన పల్లకిభటులును మగఁడు, ననిచియా వసుదేవు వర్ణించి మొక్కి, కనకవస్త్రములిచ్చి కడుభక్తిబలికె, ధరణీసురేంద్ర మీరు దయచే తపుత్రి, నరయంగఁ గంటిమి నవనిలో నింక, నలుఁడెందునిలిచియున్నాఁడో కాని, తెలి

దమయంతి నలునియొద్దకి విప్రునిబంపుట.

యది కనే తెఱఁగున నయిన, గొనకొని వెరకి దోడ్కొనిరం మటంచు, ననవినిదమయంతియు తనికిట్లనియె, ధరణినిజరయయోధ్యాపట్టణమున, నరయంగ రుతుపర్ణుఁడనురాజు చెంత, నావిభుండాతఁ డున్నాఁడా మహాత్మ, భావించి గుర్తింపవశముగా దెవరి, కందుకు నొకయుపాయము దెలుపుదాన, పొందుగా

విదారలాపురమునకరిగి, యాఋతుపర్ణునియాస్థానమునకు, చేరియిట్లనిదూరిచెప్పెడానలుడు,సత్యవ్రతుండుభూచక్రేశ్వరుండు,నత్యంతధార్మికుడైన భూవిభుడు, నిత్యదానవినోది నిఖిలార్థవేది, యత్యుత్తముండు దయాపరమూర్తి, యట్టిమహామహుం డడవిలోతరుణి, కట్టినవస్త్రంబు కడువేగజించి, కొనినిద్రబోవగాఘోరదుర్గముల, లునిచిపోదగునెయాయువిదనటంచు,పలుకుడామాటకుప్రతిమాటమీద, పలికిననాతనిభావంబుజూచి, చనుదెంచునేనొక్కచందంబుమీద, వెనుకజెప్పెదగాక వేంచేయుడనుచు, పలికినవప్పుడాబ్రాహ్మణుండాత్మ,దలచినగతినయోధ్యాపురికరిగి, సరగునఋతుపర్ణసభగాంచియొక్క, తెరగునవాసుదేవుడిట్లనియె, క్షితినాథనలరాజుచే

వసుదేవుండనువిప్రుం డయోధ్యకరుగుట.

సినచేత,విహితంబుగానొప్పువిభవంబుచేత. తనమేనుతెలియకచాయలోజూడ, మనురక్తితోనాడి యన్నియునోడి, యడవిచనియటునొక్కచోట. పడతినిద్రింపంగపైనున్నకోక, సగముచించుకొనియచ్చటికేగినాడో, వగవానిగతినెడబాయరాడనకఘోరకానలలోనకులకాంతవిడిచి, పాపిష్యైదేటిపౌరుషంబిలను, తరలాక్షితనకేమితప్పాగావించె, నరుదుర్గభూములనునిలచిపోవుటకు, నలుడిట్టిపాపంబునను బూనుననుచు, తొలుతనెరింగిన తొయ్యలినియ్య,దలచునేమాభీమధరణీశ్వరుండు, వలనొప్పతనవంటివాడీవిధంబు,జేసిననికనేమిసేయుంగవచ్చు,వాసవాదులనెల్లవలదంచుతన్ను, కోరిపెండ్లాడినకువలయగంధి, నీరీతిచేయుంగనిదికార్యమగునె, విడిచిపోదలచినవెలదిదోడ్కొనుచు,తడయకనాలేమతల్లియిల్చెదిక, పోవలెగాకనీపాల్కగావించి,పోవచ్చునేయల్పబుద్ధిచింతించి,పెనిమిటికిమించుప్రియురాలితప్పు, లనపరాధినిపీడనగునేరాసుతను, దైవయత్నంబునదమయంతిదేవి, వావిరితమతల్లివారియిల్చేర్చె, వెలదినియడవిలోవిడిచితిననుచు, తలచకనున్నాడుతపసిచందమున,కటకటామదిరాయిగాజేసికొనుచు, నెటనున్నవాడకోయెరుగంగనేల,మనవిలోగలిగినయట్టిదేశంబు, నవలీలగాగమెరసివచ్చితిమి, ఖలుడైనకామినికానలోవిడిచి, తలగునేకూర్కనతరుణినిబాసి, తెలియకనున్నాడు ధీరత్వమునను,యెలనాగదినమొక్క యేడుగాదన్ను, దలచివర్తించుచుతలచుచున్నదియు,తలితండ్రులాయింతితాపంబుజూచి, ఘోరదుఃఖంబునగుందుచున్నారు, కారుణ్యజలనిధిగాంభీర్యకలితు, డేరీతినున్నాడొయునితమలో

ననడలుచునుండ, వినిరుతుపర్ణుండు వీక్షించివలికె, ధారుణీసురులారతడ యుకనిట్లు, దూరంగతగదు నిర్దోషుడానలుడు, క్షితిలోన తాము జేసినపాతకంబు, వెతలబెట్టగబోదువిష్ణువునయిున, నూరకమీరేలనూరూరుదిరిగి, ఈ రీతివెదుకంగనే లమీకనుచు, కరమొప్పనలునిభాగ్యంబుజేసి,తరళాక్షితమతల్లిదండ్రులజేరె, నదియొక్కటేచాలు నాతనికేమి, విఃతుడైయెందైనవిహరించియటకు,జనుదెంచుగాక యేచందమునయినచనుడుమీరనినయాచందమంతయును, విని బాహుకుడునవ్వి విప్రులకనియె, పనివడితసకింత వనిలేనియట్లు,తనుమోదనియ్యక తానొక్కమాట, ననుమానబుద్ధితో నప్పుడిట్లనియె, నలునిగుణంబులునలినాయతాక్షి, తెలిసియుతెలియనితెరగుననిట్లు,జననాథచంద్రులసభలకుమిమ్ము,పనిచిదూరించెనుపాటియేతనకు,పతివిల్లనేరమిప్రాప్తించియున్న,సతితనయాత్మలోసైరించెనేని, యిహపరసౌఖ్యంబులింతికిగలుగు, మహిమీదననిమహామానీంద్రులెల్ల, నిట్టిధర్మముడించి యింతియాత్మేశు, రట్టుసేయింతురారాజులయొద్ద, ననియప్పుడామాటలాడినవానికనుగొనినవ్వుచు కడువేగమరలి, రమణ విదర్భపురంబునకరిగి, దమయంతి

విప్రులుమరలి విదర్భాపురంబున కేతెంచుట.

గనుగొనితగనిట్టులనిరి, వినవమ్మధరనెల్ల వెదకుచుమరలి, చనుదెంచిఋతుపర్ణసభగాంచియపుడు,దొరసినీనాథునిదూరనచ్చటను, కరకునల్లనిరూపుమనమైనవాడు, కడుభయంకరమైనకన్నులవాడు,తడయకగొప్పదంతంబులవాడు, సరసతముదురుమీసంబులవాడు, చిరుతవస్త్రములచేతచెలువైనవాడు, వెడుదయాశిరమునవెలుగొంచువాడు, బడలుచుమెత్తనివలుకులవాడు మముజూచిజూచియామానవేశ్వరుని,క్రమమెరుంగకధరాకాంతులసభల,నీ రీతిదూరంగనిదియుక్తమగునె.యారాజవదనఘోరాటవిలోన,నడలుచుండగనాతడదిచూడలేక, విడిచిపోయినమీరువెత్రిసేయుదురె, పతివల్లనేరమిప్రాప్తించినపుడు.సతితనయాత్మలోసైరించెనేని, యిహపరసౌఖ్యంబులింతికిగలుగు, మహిమీదనని మహామానీంద్రులెల్ల, నిట్టిధర్మముడించి యింతియాత్మేశు, రట్టుసేయింతురేరాజులయొద్ద, ననిపల్కిమరిమాట లాడకనుండె, వినివచ్చిమది యెవ్విధమొకోయనిన, నతడేనలోర్వీశు డనియింతి యెరిగి,హితబుద్ధితనతండ్రికిట్లనిపలికె, నతడేప్రాణేశుడందుకెంతయున, మతిలోన నాకనుమానంబులేదు,రమణితోనాతసరప్పించునొక్క,క్రమమేమెరుంగించె

దమయంతితండ్రి తోతవకురెండవస్వయంవరమని నలునికిఁ జెప్పుమనుట.

దగేలి సేయకుఁగ్కి, సరసరూపంబునవిభుఁడిందు రాఁడు, సరసతనలునిభూచంద్రరీతియును, యరసియెక్కఁడఁగానకాత్మజకిపుడు. వరుసరెండవస్వయంవరమని నీవు, ధారుణిలోనయోధ్యాపురీశునకు, నారూఢిగాఁ జెప్పనతనితోఁగూడ, చనుదెంచునాథుఁడేచందమున నయిన, నపుడుయిదికార్యమవునని మెచ్చి, వరుస తోఁతనమంత్రివరులకుఁ జెప్పియురుదుగా వారలయనుమతివడసి, వసుదేవుఁ రప్పించివసుధీశుఁడనియె, విడువక యోధ్యకు వేంచేసిమీరు, పలుదెరంగులఁగాంచిపరికించిచూచి, నలమహీపాలునినయముగా వెదుక, బుత్తెంచియెక్కఁడఁ బొడగానలేక, తత్తనూభవయైన దమయంతికిపుడు, వరుసరెండవ స్వయంవరమని భీమ, నరపతిచాటించినాఁడని చెప్పి, చనుదెంచికదలుఁడీక్షణమునననిన, విని బ్రాహ్మణోత్తము ల్వేవేగఁ బోయి, పరగంగ నాఋతుపర్ణునిగాంచి, నరగనిట్లనిరియోజగదీశ వినుము, నలమహీశ్వరుని నానాదేశములను, తెలియంగ వెద

దమయంతి రెండవ స్వయంవరము.

కియేదెసగానలేక, గురువులయనుమతి గూమిజానందనకు, వరుసరెండవస్వయంవరముగావించె, భూమీశమాభీమభూపాలకుండు, ధీమంతులగుసర్వదేశాధిపతుల, సారదిబిల్వంగ భూసురలనుజంపె, మెరసియీకార్యంబుమీ కెరుగింప, వచ్చితిమీస్వయంవరమునకిప్పు, డచ్చుగా వేంచేయుడని చెప్పువారు, తరలి వేవేగవిదర్భపురం, పరతెంచిరంతనాబ్రాహ్మలమాట, విని వేగరుతుపర్ణవిభుబాహుకుని, గని ప్రీతిజూచి ఈకార్యమంతయును, తెలియంగ వింటివె తెరగొప్పనిదియు, తెలియంగవలయునాదెసకేగిమనము, యరదంబునకుమంచియశ్వరత్నముల, తెరగొప్పసవరించితెమ్ముపొమ్మనినసరగ బాహుకుడశ్వశాలకునరిగి, సరిలేని మేటియశ్వంబులనరయు. నరిమురిపొష్ణేయు డయ్యెడనుండి, యురుతరయుక్తి బాహునకునిట్లనియె. నిదియేమి బాహుక యీవుమున్నశ్వ. హృదయమెరింగినీ వేలనేపరూప, ననవుడు బాహుకుండతనికిట్లనియె వినవెగా యొకవింతవిశ్వంబులోన, నలరాజుపైభీమవరనాయకుండు, కలవిలేనివిశాన్నికారులువలికి, విపినభూములవుత్రి విడువంగదగునె, కుపితాత్ముడనితిట్టికోపించివాని, నిలలోన వెదకంగ నేలనటంచు, తలచియాత్మజయైనదమయంతికిపుడు, వరుసరెండవస్వయంవరముగావించె, బారిపోరిరాజులుబోవుచున్నారు, మనరాజుబోవంగ మదివౌనదలచి, ఘనరథంబున తురంగంబుల

బాహుకుండను నామంబు వహించియుండెడు నలునితో
ఋతుపర్ణుడు తాను నలమహారాజుబంటనని చెప్పుట.


నేర్పరచి- సవరింపుచున్న నునవరింతుననిన- వివశుడై యాతడు వెడదకన్నీరు
దొరుగ నా బాహుకునితో నిట్టులనియె- నరలోకనుతుడై నలమహీశ్వరున-
కక్కటా విట్టిమహాపవాదంబు-తక్కక వచ్చెనిద్ధరణిలో నిందు- కేమిసేయగవ
చ్చునెవ్వాకైన- నామహీనృపతి యెందరిగనో కాక- నతనినమ్మినవారికక్క
టాయిట్టి- వెతలనొందగ జేసె విధిమాయ కాదు- వినుము జెప్పెద నాదువృత్తా
న్తమెల్ల- నెనయంగ నలుడున న్నేలిన స్వామి- క్షితితలాధిపులెల్ల సేవింప తనరు
నతనికి సారథినై యున్నవాడ-నతడు జూదంబాడునట్టికాలమున-నతనిబిడ్డలను
భీమావనీశ్వరుని-కడనిల్పి భూపతిగానంగ లేక- కడుదుఃఖపడుచు నేనిక్కడను
న్నవాడ- ననవుండు యామాటకాత్మలో వగచి- వెనుకొని కలియిట్లు వేధింప
నతడు-భంగమున జేసెడిమాట లేమిటికి-ననుచు ఋతుపర్ణుని నప్పుడూరార్చి
యనిలవేగము గల్గినట్టి గుఱ్ఱముల-గొనివచ్చి యాదిత్యకోటితేజంబు- గలయ
రదంబున గ్రక్కున గట్టి-పొలుపుమీరిన కెక్కెముల నవరించి- సకలాయుధం
బుల నరసతనిల్పి- యకలంకమహిమ నిట్లాయత్తపరచి- ధరణీశునకు తెల్ప త
ద్దయు మెచ్చి- యరుదెంచి యప్పుడాయరదంబు జూచి- చతురంగబలముల సం
ఖ్యలు గొలువ- ననివేడ్క రథమెక్కె నా బాహుకుండు- రథంబు నడిపింపనరు

బాహ్లీకుండు రథంబునకు బడుగుగుఱ్ఱంబులం గట్టి తోలుట.

గుచునదుమ-రథమెక్కెనంత యునటపోకనిలిచె- నదిచూచి బాహుకునదలిం
చి నృపతి- యిది యేమి బాహుక యీ యశ్వహృదయ- మడరంగ నెరుగుదునని
చెప్పి యిట్టి-బడుగుగుఱ్ఱముల నేర్పరిచి కట్టితివి- నడుచునే శతయోజనంబుల దే
శ-మొడము భీమునిపురికి పురంబునకు-ననవుండు భూనాథ యశ్వరత్నంబు- లని
లవేగంబున నరిగెడు చూడు- మినుడ స్తశిఖగిరి నేగకమున్నె- మనము నవిదర్భ
కుమరిపోదమనుచు-తరిమి నారథమును భూతలమెల్ల వడక- నరిగె ఘోరాటవి
నయదూరన్ను-నీభంగి నారథం బేగెడిచోట- నా భూమిపాలకుడు నాత్రోవ నె

ఋతుపర్ణుని యుత్తరీయంబు నేలంబడుట.

ధి-కముల వీడ బడుట యునిట్ల నేవిభుడు - నిలువు బాహుక తేరు నిమిషమాత్రం
బు-నవని పై యుత్తరీయము జారిపడియె-తివిరి నీవదియెత్తి తెచ్చి యిమ్మనిన- నవ్వి
బాహుకుడు భూనాథుని జూచి-ఎవ్విధి చేలమే నెల్లి త్తియిత్తు-నంబు వేగమున నె



క యోజనదూర। మరిగితిము త్తరీయముచిక్కు బెట్టు। లనిపల్కుచునురథమని
ల వేగమున। తనుదాన మెచ్చుచుత్తరముచునుండె। నరసిభూపతి వానినాత్మలో
మెచ్చి। యుదిరిబాహుక ఇదియనుచునిట్లనియె । విశ్వంబులోపల వెలుగొందు
చట్టి। అశ్వలక్షణములకధిపతినీవు । నిక్కంబు నామాటనీవంటివాని। నెక్కడ
కనివినియెరుగమన్నదును। కరమర్థితోతురగంబులరథము । నెరిగియీమ
ర్మంబు నెరుగలేనైతి। నరుదైననాకునీయశ్వలక్షణము । నెరిగింతునీకొకచె
రుగింతుచూడు । మల్లదేముందరనతిరమ్యమైన । పల్లవంబులచేత ప్రబలిన
యొక్క। తాడిమానున్నదిదానిలో రెండు। కూడియున్నవి పెద్దకొమ్మలందొ
క్క। కొమ్మకునూరేసికొమ్మలుగలవు । కొమ్మకునూరేశిగుత్తులు రెండు। వె
లుగుచున్నవిదాని వేళ్ళయిదునూరు। లలరుచున్నవి దానియమలపత్రములు।
వెలువుగలదైన వెలుగుచున్నవియు। ఫలములుకొమ్మకుపది వేలుగలుగు। నది
జూచినమ్ము నేనవనీరుహాముల। హృదయం బెరుంగుదునీవిద్యనీకు। వినువింతు
నాకునీవిద్యయొసంగు। మనవుండు వెరగందియాబాహుకుండు। నరదంబుడిగ్గి
చయ్యనతాడిమాకు। నరయంగనలవిభుండచటికేగనియె। దనయరథంబు బుం
తుపలుడటదోలుకొనుచు । నరుగుచునుండెనలావనీనాథు । డాతాటిచెం

తకునతి వేగమరిగి। భూతలాధీశుడప్పుడు చెప్పినట్టు। లుండంగనంతయునోనరం
గజూచి। నిండు వేడుకలతోడ నిలుచున్న నంత। ధరణీశ లేశుని యలనాటి పాము।
గరచిన విషమెల్ల గలయంగ బర్వ। కడగి యంతంత కుకమలింప నలుని। మొదలు
లోపలనుండ నోరువలేక। బొళుకు బొళుకున రక్తమును గ్రక్కుకొనుచు। నలరా

నలరాజునకు శనైశ్చరుండు ప్రత్యక్షంబగుట.

జు ముందర నయముగా నిలిచె। కరములు ముకుళించి కనియిట్లులనియె । నరనా
థచంద్ర యో నలమానవేంద్ర। యలనాడు నన్ను గాదని దమయంతి । వలనొ
ప్పవరియింపవచ్చునా యనుచు। నెఱుగంగ కలిబట్టి యింత కాలంబు। కరికరి జేసితి
గర్వంబుతోడ। నీసత్యసంపద నెమ్మితో నాకు। దానవుండప్పు డెవర్ణించి చెప్పె
నవనీతలేశ నేనదియును వినక । కువలయాక్షి నినిన్ను ఘోరాటవులకు । నెడ
బాసి చూరరాని యిడుములబరపి। కడుతప్పు జేసితి కరుణింపు నన్ను। తరుణి పతివ్ర
తాధర్మమింతైన । నెఱుగక మిమ్ము బట్టి యింత జేసితిని । ధరణీశ లేశ యీతప్పు
లుమరచి। కరుణింపవే నన్ను కమలాప్తకులజ। సరసత నీసత్యసంపదకపుడు। వె
రచి నన్ను భయంబు వేడుచున్నాడ । నల నీవు బుతుపర్ణనరనాథు చెంత । కల
గుచు గాలంబు గడుపుచునుండె। తెలిగి యాదమయంతి యీడువచ్చుటకు। వరు
స రెండో స్వయంవరమని తెలిపి । నదియు తప్పనుచు నీయాత్మలో నిడకు । మది
తాల్మి గైకొని మహితసంపదలు। వరుసతో నెప్పటివలె వచ్చు నిన్ను। గరచిన పా
ము చేగైకొన్న కోక । ధరియించినప్పుడే తనరు నీరూపు । వరమిత్తు నడుగుము
వసుధీశ యనిన। పుడమిరేడప్పుడు భువి సాగి మ్రొక్కి । కడుభక్తి మీర నాకలి
కిట్టులనియె । కలిదేవ సకలలోకముల నీవంటి । బలవంతమైన దైవము లేదు దె
లియ। నదిగాన లోకత్రయమున నాపేరు। విదితంబుగావించి విఖ్యాతి మించి। చిరకీ
ర్తి నొందంగ జేసిన నరసి। కరుణతో నీయుపకారంబునకును। గడిగియే ప్రత్యు

నలునికి శనైశ్చరుండు వరంబిచ్చుట.

పకారంబు జేతు। తడయక నిది యేను తలపులోపలను । మరువక దలతు సమ్మోద
మున నొక్క। వరమిమ్ము బుదినీకు వరుస జెప్పెదను। వినుడి ధారుణిలోన లోర్వి
భుండనుచు । ననుదలంచిన యట్టి నరుల జేరకుమి । సంతత మెపుడు నా చరిత
మెవ్వారు । వరుస జెప్పుదు రట్టివారి జేరకుమి । వరభక్తి చేసినువారి జేరకుమి
పరమార్థముగ వ్రాసిన జేకుని। మసల కెప్పటి తాడి మానున నీవు। వరియిం
పుచుండుమీ వరముదక్కగను। వరుసతో నింకొక్క వరమెల్ల నీవు। కరుణా

త్మనిపాదకమలంబులాన। యనవుడుభూనాథయాలాగసేతు। ననిత్రాడిప్రమా
ణుఁడునాకలినిలిచె। మనుజేశ యాత్రాఁడి మానులనెప్పుడు। డానతంగ
నాకలి యునిచుటజేసి। ధరణీసురుల్ జూచి తొలఁగిపోవుదురు। నరనాథు
డైనయావలునిమేనెల్ల। చులకనై యుండుటకుఁ జోద్యంబునొంది। కలికిమొ
క్కియనుజ్ఞ గైకొనిమరలి। యఋతుపర్ణునియరదంబు నెక్కి। యూరసివచ్చిన
యాత్రాఁడిమాను। చందంబుఁ జెప్పియాజననాథుచేత। నందండఁతమహృద
యంబు నెఱింగి। యరుదారతనయశ్వపురిహృదయంబునతని। కెఱిగించినరథ

నలుఁడు విదర్భపురంబుఁ జేరుట.

మూయతముగానడిపి।పరువడినావిదర్భపురంబు చెంతకేగంగ। నంతనారథధ్వ
నినివమయంతివినుచు మోదంబునఁ జెంది।క్రమమునవహేమఖచితమైనట్టి ఘన
మైనసౌధంబు గ్రక్కునఁ నెక్కి। యనుపమగతివచ్చునరథంబుజూచి। యిట్టివే
గంబునయీతేరునడప। గట్టిగానలమహీకాంతుఁడుగాక। నితరులచేతగానేనే
ర్పులనుచు। మతిలోనఁదలఁచి ప్రేమంబులనున్న। మునులానతిచ్చినమూఁడుసం
వత్సరము। లనుపమగతినేటికినిపూర్ణమయ్యె। తలితండ్రికడకుచయ్యనసేగు
డెంచి। పనిబూనియాబుతుపర్ణుని తేరు। గడవగాసూతుఁడై గాడ్పువేగము
న।వడిగనీయెల్లుఁడువచ్చుచున్నాఁడు।భోరాననెదురఁగనాబోయినీవపుడు। వారు
కదోడ్కొనివచ్చివారలకు।విడిదిఁజూపుమటన్న విని భీమనృపతి।నడయక ననవు

ధమాత్యగణంబుతోడ, నెదురేగివారల నెలమిదోడ్కొనుచు, విదితమైయొప్పి
నవిడిసిబూపుటయు, ఋతుపర్ణుడప్పుడారూఢమోదమున, వితతసంపదనొ
ప్పారిడిదినిడిగ్గి, భీముడంతటవచ్చి ప్రియతనూజాత్మ, కామాటలెరిగింపనతి
ప్రమోదించి, తనచెలికత్తెనత్తఱిజూచి, చనిమీరురుతుపర్ణుసారథిగాంచి,

దమయంతినలునియొద్దకు తనచెలికత్తెను బంపుట.

నళినాక్షులార నానాయకుండతడ, నలుడుదుర్వేషంబునయమును దాల్చి, చ
నుదెంచెనిటకు నెచ్చటనున్నవాడో, పనిబూనియతనితెప్పకమీరువెదకి, కని
మాటలాడివేగ మెరందడుంచు, బనిచినజలజాక్షులాఋతుపర్ణు, విడిదికనరిగి
యావెడరూపధరుని, పొడగానలేకనప్పు డెయ్యింటివారి. గనుగొనియాధరా
కాంతునియరధ. మనురక్తిపంపెడియతనిరూపంబు, చూడవచ్చితిమి యా
శూకుడెచ్చోట, నెక్కడనున్నాడో కనుపింపుడనిన, వాడదేవంటలువండు
చున్నాడు, మాకుపొండనినయానుదతులువోయి, వెడరూపధరుగాంచిపలి

దమయంతి చెలికత్తెలు నలునితో సంభాషించుట.

పలసన్వి, తడయకవారలాతనికిట్లులనిరి, ఈయెడకేతెంచియెన్నిసంవత్సరము
లాయెనీనామమేమందురుమున్న, నలుడవుగావెయీనరనాథునొద్ద, నలమ
హీనాథుడున్నాడంచుజెప్ప, వినిభీమభూపాలవిభుడుపుత్రికకు, పెనుపొంద
రెండవపెండ్లిగావింతు, ననుచునూరకనయోధ్యాపురీశునకు, వినుపింపజేసెల
మహీవిభుడువచ్చుటకు, నింతియేకానియేనృపునకునైన, నీతయువినుపింపడీ
స్వాయువదరకు నిట్టివేషముదాల్చియీరాజుకాళి, నెట్టనగొలువగానీకేలన
య్యా, యిటువంటిరూపునీకేలాగుగలిగె, తటుకుననిన్నునాదమయంతివేగ,
తోడుకరమ్మనిదోత్తెంచమమ్ము, వేడుకనిప్పుడువేంచేయరయ్యావిపినలోనీవు
విడిచినమొదలు, విపులదుఃఖంబున వేగుచున్నదియు చెలువెల్లదక్కినశికవులి
ద్దరును, కలగుచున్నాడుశోకంబుననిపుడు, దమయంతిపడుఘోరతాపమం
తయును, క్రమముతోజెప్పెదకరుణతోవినుము, కుదువకకట్టకఘోరదుఃఖ
ముల, బడుమనేనివేలపాదపద్మముల, తలపుచుతనలోనతల్లడింపుచును, యె
లమినిరాకకు నెదురుచూచుచును, నున్నదిమీమామనొక్కనాడైన, నన్నం
బురుహమిదవారగింపండు, కొలువుననుండకగుందుచున్నాడు, తలపులలోప
లనీవుదమయంతినింతి, దలచకబిడ్డలదలచకబట్టి, జలువయినవిరసరూపమున
నున్నావు, రయమునమదినీవురాయిజేసికొని, దయలేకనిట్లుండదగునయ్యానీ

కు, పడతికి రెండవపరిణయంబనుచు, నడరభీముడు జెప్పెననితలంచకుమి, నీవు రావలెనంచు నెలమిని రాజు, యావిధ జెప్పించెనింతయ కాని, కుతలేశ నీమీద కోపంబుగాదు, హితవొందమా వెంటనిపుడు రమ్మనిన, వినిధరాకాంతుడు వెలదులకపుడు, గనినవ్వి తెలియనిగనినిట్లు బలికె. పోపొండుమరి యేటిబుద్ధులు మీకు, ప్రాపించెనను జూచి భ్రమనొందినారొ, నలుడు నలుండనినయముగా నన్ను, పలికెదరిట్టి రూపంబున నలుడు, యెందు నేయిట్లాడ యుచితంబుగాదు పొందింక నిందుండ బోలదు మీకు, నలు డేడ నే నేడ నాతిన న్నేల, పిలువనంపెను నాదు పేరు బాహుకుడు, నా యెడ వెరతు నే వంటలవాడ, నై యుందు రుతుపర్ణునకు గుట మీరు, నలుడు నేడను సుమీ నలినాక్షి దొరల నెలమితో పిలిపించెనిక నేటి నలుడు, వానిదలంపగావల దింకనిపుడు, నాన వేకత జేల నగరికివచ్చు విపినంబులోపల విడిచిన విభుని, నిపు డేల దలచు నీయిందీవరాక్షి, యారాజపత్నినం బెల్ల మీయింతి, యరసి రమ్మన్న నట బోక మీరు, వలనొప్ప నిట కేలవచ్చితి నిపుడు, బలవంతుడగు రుతుపర్ణ వరించి, సంతోషమును నను మీ చందనగంధి, యెంతయు మదిని సుఖించును గాక, నీరీతి నగడు సేయింపంగదగునె, యో రాజముఖులార యూరక నేని, బలికితి నీ తప్పు పట్టకుడింక. నలుడు నేగాన మీ నాతి దగ్గరకి, నరుగుడు మీరన్న నతివ నిట్లనిరి, మరుగుగా నిటువంటి మాటలు పల్కతలతురా యిటువంటి తప్పులుగలవు, సోలవకబిడ్డల చూడంగవలదె, నలుడు గాదంచు మానక మీరలిట్లు, బలుకంగదగునయ్య పార్థివనాథ, ఋతుపర్ణ కడ మారురూపంబుతోడ, నతివేడ్క సారథివయి నీవు కొల్చి, యున్నావటంచు మాయువిదలో ముకులు, పన్నుగా మున్ను నేర్పడ జెప్పిరంచు, తొయ్యలితన తండ్రితో జెప్పనతడ, చయ్యన మీరలిచ్చటి వచ్చుటను, దమయంతి వలదన్న దానది వినక, ప్రముదితమతిని నెపముగల్పించి, యీరుతుపర్ణని నిటకురప్పించె, ధారుణీశ్వర నీకు తప్పెయ్యనదియు, నిరవొంద దమయంతి హృదయంబు నీవు. నెరిగియు నిటువంటి నెడ మాటలాడ, వలదంచు చెప్పి యవ్వనితలందరును, కలకంఠి దమయంతి కడ కేగుదెంచి, యతడు చెప్పిన యట్టి యాచందమెల్ల, నతి వేడ్కతో జెప్ప నా దమయంతి, యతడె నలుండని యాత్మలో నెరిగి, మతిలో న సంతోషమగ్నమై యొప్పు, డతివల బాచి మీరచ్చటకేగి, యతడు వండిన యట్టి వన్నంబు కూర, లోక ఇంతనగయి కొని యొయ్యన రండు, అకలంకమతితో డనని చెప్పి నంపె, వారలు చను దెంచి వంటలవాని, బోరున జూచి యో పుణ్యా

త్మయిపుడు, వారకమరినీవువండినయట్టి, గూరకూడొకయింతగొనిరమ్మటం
చు, దమయంతిమముబంచెదయాసీయుమింక, విమలాత్మనీమది వేసారగూ

నలుడు తానువంటలొనర్చిన పదార్థంబుల దమయంతియొద్దకు బంపుట.



డ, దనరంగనలుడకాదన్ననునిన్నుఁ, విడువమీ వేళనే వెరపునన్నైన, గట్టిగానిను
బట్టికడగిమాయింటి. కిట్టిగొనిపోయెద మిదికల్లగాదు, పడతులీగతినన్నుబ
ల్కిరటంచు, పుడమినాయకచిత్తమునసుంచవలదు, పరగనీకునుమాకు బా
వవుగాన, సరసమాడినముందటధీరనుడువుచిరునవ్వునవ్వి మెచ్చికైపెడిగిన్నె
పరమాన్నమిడిముంచిపసగలకూర, పెట్టివారలనెల్ల బెదరించితరుమ, నెట్టనజ
ను దెంచినీరజాసనులు, పరమాన్న శాకముల్ భయముకొనంగనిరువురబిడ్డల
నీకింతయొసగి, పారిపారితానంతభుజియించిమెచ్చి, తరుణులకొకయింతగబం
చిపెట్టి, పరగనీగతిరుచిపాకంబుసేయు, తరుణులకయినను తరముగాదిట్లు, లె
క్కడనేచెడ్డనోయిటువంటివంట, లక్కజంబుగనుండెననిసీతలేవు, డక్కటా
యిటులసేయంగదాకలిగి, తక్కక మేమేమితప్పుచేసితిమొ, యనిపల్కియిం
తులనపుడువీక్షించి, పెనుపొందనికమీరుబిడ్డలనతని, కడకుతోడుకపొండు
గ్రక్కుననని, పడతులాసతితనూభవనుతతనూజు, నిరువురనాలేనినెడకు

గానిపోవ, పరువడిబిడ్డలభావించిచూచి, జననాథుడాత్మలోచాలచింతింప, రొనపుంగబిడ్డలనెత్తిలాలించి, యక్కునగదియించి యాజాలల నిమిరి, చె



నలుడు తనబిడ్డల ముద్దులాడుట.

క్కలినొక్కి ముచ్చికముద్దుబెట్టి - తొడలపైనిడుకొని దుఃఖింపుచుండ - పడుతులి
ట్లనిరి యోపావనచరిత - యేమిటికేడ్చెదవింతలలోన - వేమారు నలమహీవిభు
డను నేను। గాదంచు బిడ్డలగనుగొంటి నేను। యిప్పుడాదరంబున నాత్రియులదం
దమదిని। శోకింపుచున్నావు సుముఖినమేము। ప్రాకటంబుగ మిమ్ము ప్రార్థించి
తెలియ। నడిగిన నలుడవేనని చెప్ప రాదే। తడయక యింతలో దాని చేతనిన్ను। న
లుడని యెరుగమె నరనాథచంద్ర। జిలువైన విరసరూపము దాల్చియుండి। నన
వుడు వారితో నాతడిట్లనియె। వనజాక్షులార యీవడువున నాకు। పెనుపొంద
లిద్దరు బిడ్డలుగలరు। మనుకొని యిటువచ్చి మూడు సంవత్సరము। లాయెనా బి
డ్డలునతివను జూచి। పోయివచ్చెదనన్ను పోకూడదిప్పు। డెలయు నీబిడ్డలనిద్దర
దెలియ। గనుగొన్న యంత దుఃఖమువచ్చె నాకు। నీముద్దుబిడ్డలనెత్తుక మీరు।
తామసించక పోండు తల్లి దగ్గరికి। ననిన బిడ్డలగొంచు నాయిందుముఖులు। చనిచ
నిదమయంతి పంగడినిల్పి। యతడు బిడ్డల జూచి యాత్మలో నవ్వ। డతిదుఃఖమొం
దిన యలమట దెలుస। విని తండ్రి సచటికి వేగరప్పించి। యెనయంగ దమయంతి
యిట్లని పలికె। నావిభు చందమంతయు తలోదరులు। భావించి యిప్పుడే పరతెం
చివారు। ప్రియమొప్ప నాతని బిలుపించుమనిన। రయమున నాభీమరాజేంద్రు
డొక్క। ధరణీసురుని బిల్చి తగగారవించి। పరువడి నాఋతుపర్ణునికడకు। జని
నీవు నీరథసారథి జూడ। నసురక్తి బుట్టి భీమావనీశ్వరుడు వెలయుని కేగించి వేడ
రూపుధరుని। నలరంగ దోడి తెమ్మనెనని పలికి। యతని యనుజ్ఞ నాతని యిచ్చటి
కి। నతి వేగ దోడి తెమ్మనినయావిప్రు। డరిగి యానరపతికవ్విధంబెల్ల। వెరవొప్ప
తెలిపిన విని ఋతుపర్ణు. డిది యేమి చింత యో యెరుగంగ రాదు। వడపడి రెండ
వ పరిణయంబనుచు. బిలిపించెనన్ను నిభీమభూపాలు। డెలమి భూపతులెవ్వరిం
దు రారైరి। యనివల్కి బాహుకుడునఁ బుడురప్పించి। పెనుబొంద భీముండు పిలి
పించెనిన్ను। వరగున పోయి యిచ్చటి కార్యమెల్ల। నెరిగి రమ్మని భూమిశేఖుని
వెంట। జనియె భీముని జూడ సంతృప్తుడగుచు - పనిబూని నిషధభూపాల
శేఖరుడు। పరగున నాభీమజననాయకుండు. పరతెంచి యటనొక్క బంగా
రుపీట. పెట్టించి యాతని బిగికౌగలించి। పట్టికూర్చుండుమను [illegible] నిన
విని నవ్వి భీమభూపాలు జూచి నలుడు ఘనమైన దౌరవులోకమున [illegible] కరా
జుగొల్చిన యాడిగంబెను। అకలంకమైన సింహాసనంబెక్క। వసు [illegible] యంత
వానికి గాక. పొసగు నే నావంటి పుణ్యహీనునకు। నింపుతో మీరు నన్నిప్పుడు

వ్యా। నంపినపని యెల్ల నానతీయవలయూ। ననిపల్కుచుండగా నాదమయంతి। చె
దెంచియాతనిచందంబుజూచి। యరుదందికుందిపోయని యెచ్చుచుండ। భ
తీతలేశుడాదమయంతిజూచి। యిందీవరాక్షిని వేల యేడ్చెదవు। పొందుగాని
భూపతినికు। భావింప రెండవపరిణయంబిపుడు। గావించినింతలోకళవళప
చు। కలగంగ నేలభూకాంతులందరును। వలనొప్పనిచటికివచ్చుచున్నారు। జ
జాక్షినిమదిసరిపోవునతని। యాలరంగమని పెండ్లియాడుదుగాక। నాడరణ్యం
బునలుడునిన్నొంటి। విడిచిననికునావిభునిపొన్దేలననినిష్ఠురోక్తులనాడినమా
వినిభీముడాడనివీక్షించిపలికె। భూమీశ నేనెంతబుద్ధిహీనుడనె। యీమా
టనుమవనిన్నిటకురప్పింప। వలసె నేనిట్టిదుర్వార్తజల్కితిని। నలమహీనాయ
కననుదయజూడు। మని వేమచుండునయ్యవనీశుడనియె. ననునలుండనిపల్కు
న్యాయమానీకు। నెరుగ వేనలునీవిప్పుడు భ్రమసి। మఱిపల్కుచున్నా వేమావ
నాధీశ। పోపొమ్ము పెద్దలై బుద్ధులు లేవెనీపుత్రి యైననీలాభ్రవేణి। నను పెండ్లి
యాడ నేనలి శేగిమున్ను। యెనయునీ వేగతినిచ్చితివిట్లు। బలువైనవికృతరూప
ముకలవాని। కలరంగ నాకును నాదమయంతి। ననిబల్కుదమయంతి। నప్పుడుజూ
చి। వనజాక్షి ననునీవు వరియించినావె। తనపతి నెరుగ తరణియుగలదె। నను న
లుండనిపల్కనగరె లోకములు। కనకాంగినలుడనే కాదనిపల్కు। వినిదమయం
తియావిభు జేరవచ్చి। యతడుగట్టినయట్టియాకోక జూచి। మతినత డేతనమగడ
నియెరిగి। పనువుచునలమహీపాలునిపాద। వనరూపంబులమీద వ్రాలి యేడ్చు
చును। రూపకందర్పయీరూపంబునీకు। ప్రాప్తించెనే నేటిపాపమెట్టిదియొ
నీరూపవిభవంబు నీవిలాసంబు। నీరాజతేజంబు నీప్రతాపంబు। నీరాజ్యభోగం
బునీమహాత్వంబు। నీరకసికత్వంబు నీరాజసంబు। నెక్కడబోయెనో యెక్కడనరి
గె। నెక్కడదాచితియినకులాధీశ। యనియనిశోకింపనలమహీవిభుడు। తనదే
విశోకమంతయు జూడలేక। నలుగత్తిపోయని యేడ్చె నేడ్చుటయు। తనకొనిద
మయంతిననియుతండ్రి। దమనుండుదాదులందరునొక్కరీతి। భ్రమసినగతివి
లాపమునొందనలుడు। తనశోకమందయాదమయంతిజూచి। వినుగతిమాయ
నివిశదమయ్యెనిన్ను। విపినభూమిలలోను విడిచిపోయినను। విపులాధిపతుల
కువినరానిమాట। పలుకవచ్చునెయంతపనివచ్చియున్న। నిలలోనుయీమా
టహీనంబుగాదె నాథుడు భూనాధనాధనా। చిత్తశుద్ధినీవెఱుగ్నవె నేనునిమ్ము కా
దనుచు। పలికితినేనని నాపంతంబువినుము యెలమిభూనభములుయింద్రావె

సురలు। యనఘాత్ములగు మునుల్ హరిహరబ్రహ్మ। లినచంద్రు లెరుగంగ నీవు
మెచ్చంగ। వనలంబు జొచ్చెద ననుచు నలుండు। విని యట్లు గావింపు వెలది యట
న్న। దమయంతి యా తల్లితండ్రుల జూచి। క్రమమున ననలంబు గావింపుడనిన।
విని భీమభూపతి వేవేగ మంత్రి। జనుల కాజ్ఞాపింప చయ్యన వారు। కనుగొని వా
రలక్కడ నెయిందివగ వానలగుండమును నెయ్యమున గావింప। భగభగమండె
డు పావకశిఖలు। జగమెల్లగ వెలుగ నాశ్చర్యమై యుండె। నప్పుడు దమయంతి
యాత్మేశు కడకు। తప్పక వచ్చి యాదహనుని గాంచి। దనపతి పాదపద్మములకు
మ్రొక్కి। ఘనభక్తి మీరంగ కరములు మొగిచి। జేరి యగ్నికి ప్రదక్షిణముగా
వచ్చి। వారలకిది ప్రమాణంబని పలికి। యో పావక మహాత్మ యోదయాంభో
ధి। శ్రీపతి సాక్షిగా జీవితేశునకు। తప్పి వాక్కాయ చిత్తమున కర్మమున। నొప్ప
నిపని నేనూహించితేని। ప్రాకటంబుగ నన్ను బట్టి దహింపు। లేకున్న నన్ను పాలిం
ప వేయుంచు। చెలువయిన కలహంస చెంగల్వకొలను। వల నొప్ప చొచ్చిన వడువున
చొచ్చి। తొచ్చినది విన్న సురలందిచూచి। యచ్చుగా మరియప్పుడలరుల వా
న। లందంద గురియించ పనప్పుడా యగ్ని। చందమంత యుమాని చల్లనై యుండె।



నల దమయంతులు తమ రాజ్యంబు జెందుట.

వేగమోదించియారమావిభుడు। వేవేగపులుగులవిభుని పైనెక్కి। కరముల
శంఖచక్రంబులుదాల్చి। యురమునసిందిరనుంచిబంగారు। వన్నెదుప్పటిమీఱ
నెన్నుదుట। తిన్నగాకస్తూరితిలకంబుదీర్చి। మకరకుండలములుమహిమ
దాల్చి। అకలంకమణిమయంబగుకిరీటంబు। సవరించివన్నెభూషణములు
దీర్చి। యవిరళదివ్యమాల్యములుధరించి। ఇంద్రాదిదేవతలెల్ల మోదముల
గంధర్వసైన్యములుపార్శ్వములనేతేర। వనజాసనుండు కయివారంబుసేయ
సూర్యచంద్రులత్తులై యిరుపార్శ్వములను। రయగతినడరిబరాబరుల్ సేయ। న
రదముగాతుంబురునారదాదులును। పంతగింపుచుమేటిపాటలుపాడ। వింత
గోపదివేలవెలదులుగొల్వ। సనకసనందనులసన్నుతిసేయ। ననురక్తితెరాధవ
ళాతపత్రములు। పనిబూనివెంటదిక్పతులుగ్రహించ। చనుదేరకింకరజనులుసే
వింపకారుణ్యమలరగనీగతివచ్చినిషధ। ధారుణీపతికిప్రత్యక్షమైనిలిచె। నిలిచి
నగవుగొన్నిసమ్మతినలుడు। చెలగిచేతులుమోడ్చిశ్రీహరికనియె। జయపుండరీ
కాక్షజయరమాపతీ। జలదైత్యకులశిక్షజయభక్తరక్ష। జయకరుణాపాంగజ
యమానిసంగ। జయసురవినుతాంగజయపాపభంగ। జయసకలాధారజయకీ
ర్తిహార। జయనిత్యశృంగారజయమహోద్ధార। మునులందుసురులందుము
క్తాంటియందు। జనులందునీరేడుజగములయందు। జగములయందు కానన
ములయందు। నిగమంబులందుపానీయములందు। కమలజునందునాగరముల
యందునేకపులమిత్రునియందుకపులారియందు, సర్వశాస్త్రములందుసర్వాం
బునందు, సర్వమయుండవై సంచరింపుదువు, గావుననీపాదకమలములెన్నకు
సేవింపగా దయజేసితివిపుడు, కరుణాత్మవాడు భాగ్యంబునమీరు, చిరలీలన
న్యత్తరక్షింపంగదలచి, వేడుకలలరంగవేంచేసినారు, పోడిమినేమహాపుణ్యు
నైతి కమలాక్షనాభాగ్యగరిమయెట్టిదియొ, విమలతపంబెల్ల వెలయ ఫలి
యించెననిసన్నుతులుసేయనావిష్ణుమూర్తి। వినిసంతసించియావిభునకిట్లని
చెప్పునలరాజనీనెమ్మనమునగానలేక, కలియంటిమిమ్మింతకష్టమొందించె, క
లినిజేసినగర్వంబుచేత, నరనాథ ఘోరకాననభూమిలోన, పడతియునీవును
బడలితిరకట, యడవులనైనగేహంబులనైన, నెటచరించెడివేళ నీమీఁదిభ
క్తి, మఱవకయుండుటే మహిమచేనొప్ప, నట్టిగుణావతినట్టిసుశీల, నట్టిపు
ణ్యాంగనవనకన్నుగానివు, మీరిచ్చుచోరుమనియిట్లుబాపితివి, యాచంద్ర
ముఖిమానసెరగనియట్లుభూనాథమునమునకుభుజగవల్లభుడు మానుగానిచ్చిన

మహితాంబరంబు, ధరియించినీరూపు రుణికిజూపు, కెరలినీపగతుని గెల్చి రాజ్యంబు, సంపదగైకొనిజనులపాలింపు, మింపారనడుగునీ కేవరంబయిన, నిచ్చటనలుండిచ్చటనుప్పొంగి, యుచ్చుగానెన్నుచుననియె శ్రీపతికి, పరమాత్మ నీపాదపద్మంబు లేను, యురుభక్తిసేవింపుచుండునీరాజ్య, సుఖములింతేచాలు సుదతితోకూడ, నతలేశనినుగొల్చియుమలవెంట, నేతెంచునీపరంబిచ్చిరక్షించు, మోతండ్రియిందునిలనోపనీయాన, యునవుండుమోదించియావాసుదేవు, డినకులాధిపునకునిట్లనిపలికె, జననాథచంద్ర ఈజనలోకమెల్ల, ఘనతతోనిట కొంతకాలంబునేలు, మటుమీదనీవు స్వర్గాదిభోగములు, తటుకునబొందెదుతరుణితోగూడ, లక్షణాకారసిలావణ్యనిపుడు, వీక్షింపవలెనన్నవినినలుండవుడు, భుజగేంద్రుడిచ్చినవస్త్రంబుగట్టి, నిజరూపుధరియించెనెమ్మనలుండవుడు, దివినుండిఘోషించెదేవదుందుభులు, భువిమీదగురిసెనుపుష్పాలవాన, క్షీరసాగరపుత్రిశృంగారగాత్రి, సారంగనిభవేణిసైకతశ్రోణి, సకలజగన్మాత సద్గుణోపేత, నుకవాహునితల్లిశుభకల్పవల్లి, యగునిందిరాదేవియాదమయంతి, నగుమోముతోడనున్ననగౌగిలించి, తిలకించినీదుపాతివ్రత్యమహిమ కలకంఠిసకలలోకంబులకును, నీవంటిగుణవతినిఖిలలోకముల, నేవిధికనివిని యెఱుగమెన్నడును, పెక్కుకాలంబులుప్రియుడవునీవు, మక్కువసకలసామ్రాజ్యవైభవముల, ననుభవింపుచునుండు నటమీదమీకు, ఘనలీలస్వర్గభోగములుబ్రాపించు, ననియూరడించిననాదమయంతి, మనమునహర్షించె మాధవుడంత, ధరణీశునినిదమయంతినవుడు, కరుణతోదీవించుకమలతోగూడ, హారపద్మజాది మహాత్ములుగొల్వ, దరమురాడి పరమపదంబునకరిగె నంతటనలుడు పూర్వాకృతిబొంది, సంతసంబలరనచ్చటనున్నయట్టి, గురుగణోన్నతులకులగురువృవసిష్టు, వరభక్తివలగొనివచ్చికేల్మోగిచి, వేవేలతెరగులవినుతులొనర్చి, నేనింపలరివసిష్టుండిట్లనియె, జననాథనీసత్యసంపదకలిగి, ఘనతరంబగుటమాకాంతుడేతెంచి, ప్రత్యక్షమయ్యెనీభాగ్యమూలమున, సత్యమేధర్మంబుసత్యమేజయము, సత్యమేపెన్నిధిసత్యంబుబలిమి, సత్యంబులుగలిగినచాలువెయ్యేండ్లు, నటుగాననీకీర్తియఖిలలోకముల, పటుతరంబుగనిండిప్రబలెనుమరియు, వసుధలోమావంటివారికినెల్ల, వసుమతీనాయకవన్నెదెచ్చితివి, ఇదియొక్కటేచాలునికమాటలేల, వెడలినవేడ్కతోపుష్కరాధిపుని, నవలీలగెల్చియాయావనియంతయును, ప్రవిమలగతితోడపాలింపుచు

నప్పుడు ఋతుపర్ణుడరుదెంచిన నలుని, తప్పక కనుగొని ధరసాగి మ్రొక్కి-
లాధీశ నిన్నెరుగంగ లేక, మునుకొని నీచేత మ్రొక్కులందితిని, నీమహా
మవర్ణింప నావంటి, సామాన్యులగువారు జాలరు ధాత్రి, నీదివ్యమహి
చేసిరజోదరుని, పాదాబ్జములు చూచి పరిణుతింపగలిగె, దనర నే నెందునధ
ండనైతి, మనుజేశ యాతప్పు మన్నించి నన్ను, కరుణ నీ బంటుగా గాచికొమ్మ
నరనాథుడై నయా నలచక్రవర్తి, వెరవొప్ప ఋతుపర్ణు వీక్షించి పలికె, ధ
కలిమాయ దగిలి నీయొద్ద, నిలిచిన మూడేండ్లు నెమ్మి సౌఖ్యములు, కలిగించి
చితి కరుణతో నన్ను, నీవు పుణ్యుడవు నీవు ధన్యుడవు, కావున నినుగొ
లిగె భాగ్యములు, వసుధేశ నీవందు వచ్చుట జేసి, యసదృశ కోటి సూ
ప్రభాపటల, కలితుడౌ హరిజూడ కలిగె సత్కీర్తి, వెలసె సామాన్యుండనే
టన్న, విని ఋతుపర్ణుండు విభునకు మ్రొక్కి, తన బలంబును గొని తనపురి
గె, దమయంతి నీకు మారు నిదనయు నూరార్చి, క్రమమున బాదలి సుఖంబుం
ముంత, నలమహీపాలుడున్నతభక్తిమాను, తెలిపి శరిపుని వధింపగా దలచి
కలరు రథంబులు ఘనతురంగములు, దొరలు సామంత మంత్రులు భటుల్ గొలు
వ, నాదిత్య సంకాశమగు రథంబెక్కి, మోదంబుతో వాద్యములు పెక్కు మ్రో
య, తన దేవి నటనుంచి తన వసిష్టు, ననురక్తి దీవింప నతనితో గూడ, రయము
ననిషధపురంబున కేగి, నయమొప్ప పుష్కర నాథు గాంచి, ధారుణీనాథుండు
తప్పక బలికె, నారూఢిమున్ను నేనాకలిదేవు, మాయచే నోడితి మహియెల్ల
నీకు, నాయతంబుగ నిప్పుడిట్టి జూదంబు, నాడుము నీవన్న నాతడిట్లనియె, నా
డంగ తగదిప్పుడా కలిదేవు, వసుమతిలేక నలాక్షేప యనిన, విని నవ్వి నలమహీ వి
భుడిట్టులనియె, తడయక నీవు జూదం బాడవేని, విడువుము రాజ్యంబు వేగ మెయ
వును, కాకున్న నాతోడ కయ్యమొనర్చు, మా కలి యిటకి-కనరుదేరడనిన, నలు
నితో దొడరియంతట జూదమాడె, కలితోడు లేమి భాగ్యము నేలనోడి, నగరంబు
నెడ బాసి నాతియు దాను, పొగలుచు పుష్కర భూపాలుడరిగె, నప్పుడు పౌర్ణే
యుడవ్యోడకప్పుడొప్పగా జనుదెంచి యొగిగొల్చియుండె, నా వసిష్టముసీం
ద్రుడప్పుడు భూసురుల, రావించి భీమ భూరమణునికడకు, జనిమీరలిక్కడి చంద
మంతయును, వినుపించి దమయంతి వేవేగ దెండు, చనుడంచు బంపిన జగతీసు
రేంద్రు, ననురక్తితో బోయి యా విదర్భేశు, గని యదివినుపింపకడు సంతసించి
యనఘాత్మ నీపుత్రి నంపించుమనిన, విని భీమభూపతి వేవేగతనదు, తనయుని

తోఁగూడఁదగురథంబెక్కి, నిద్దంపురత్నాలగద్దెగల్ కలుగ. పెద్దపల్లకిలోన బిడ్డలతోడ. దమయంతినిడుకొనితనవారుగొల్వ! రమణతోనిషధపురంబున కరిగి. నలరాజచంద్రునినగరికిపోయె. నలరుచునంతలోనావసిష్ఠుండు. కరమొప్పపురముశృంగారింపబనిచి. యరయంగ నేబదియారు దేశముల. రాజులరప్పించి, రహిమీదనదుల. యాజలనిధిజలంబదిదెప్పించి, నలరాజు సింహాసనంబునిలిపి, యెలమిమంత్రులు పురోహితులునుగొలువ. మంగళతూర్యములొ మద్దెళల్ మ్రోయశృంగారవతులైన చెలులు సేవింప. నరుదైనరత్నసింహాసనంబునను.ధరణీశ్వరుని చెంతదమయంతిననిచి. హేమాదికలశంబులొనరజేయించి! శ్రీమించగానభిషేకంబుజేసి, కరమొప్పపట్టంబు గట్టినయంత, చిరలీలరాజ్యంబుజేయుచునుండె, నావిదర్భేశునకానలరాజవారిని సాష్టాంగవందనముజేసి. మనమారదీవించిమన్ననవడసి. తనయునికూడివిదర్భేశుడరిగె. నలుడంతతనగురునాథునిపాద, జలజంబునకుమ్రొక్కిసన్నుతిజేయ కనుగొనిసంతోషకలితుడై యతడు. ఘనకృపారసమొల్కగానుదీవించి. వలనొప్పతనతపోవనములకరిగె, కలతుచునపుడుదేశాధినాయకుల.వినయంబుతో నలవిభునకుమ్రొక్కి. వినుతులుమరియు గావింప మోదింప బహురత్న భూషణాంబరము లొసంగి. మహానాథులెల్ల సంమదమున బొంది. పొందుగాతమతమపురవరంబులకు నందరుజనిరంత నారాజవిభుడు దమయంతిదానుమోదంబునమించి! సుమబాణుకేళిసొంపుదీవింప నాచంద్రధరసురేంద్రాదులుబొగడ! భూజగమెల్ల నేర్పున నేలుచుండె; సనియిట్లు బృహదశ్వుడాధర్మజునకు పొలుపొందమున్నడావిన్నమాగణమునవరు సతోనలచక్రవర్తిచరిత్ర! సరసతగ్రంథవిస్తారంబుగాన!వినుతవాక్యంబుల వెలయంగజెప్పె!నమవాధూలగోత్రాబ్ధిచంద్రుండు!చిరకీర్తిమంతుద్రాశ్రితహితోదయుడు కరుణాపయోనిధికందాళదొడ్డ! యాచార్యునకు శిష్యుడైనట్టివయిన్న! వాచారమూర్తిసత్యదయాపరుండు! పొలుపుమీరినచక్రపురి దొడ్డఘనుడు! వలనొప్పనతనికివరకూర్మితనయు ! నకలంకమానసుం డతిసత్యధనుడు ! సకలకవిత్వవాచావిశారదుడు ! దనరనాతనికి విద్యాప్రవీణుండు ! తనలోకసుతుడుసజ్జనలోకహితుడు! తిరువేంగళాచార్యధీరాగ్రగణ్యుడరయనేనాతనికినాత్మసంభవుడ! కమలమానసుడవిద్యావిశారదుడ! రమణ నేవరకవిరాఘవాహ్వయుడ! నరహరిఘటికాద్రినాథునిపేర! బరువడినేనాం

ధ్రిభావతి వెలయ। నవనిలో కవిరాజు త్రైవట్టి సరస। కవులసత్కృపనాకు కేలు
గూటజేసి। యేలరారఘ నలాహ్వయుని చరిత్ర। తలచి చెప్పితి నియుత్తర భాగము
లచి। వలనొప్పజదివిన వ్రాసిన వినిన। జనులకాయుర్భాగ్య సంతతుల్ గలిగి।
ఘనులనందరి ప్రఖ్యాతి గాంతు। నీచక్రవర్తి నరేంద్రుని చారిత్ర్య। మాచం
ద్రతారార్కమై యొప్పగాత॥

నలచరిత్రము - ద్విపదకావ్యము,

పంచమభాగము

సమాప్తము.